రెండు గ్రామాల్లో పోలీసు కవాతు

నేలటూరులో పోలీస్ కవాతు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని నేలటూరు, కోరుమిల్లి గ్రామాల్లో శుక్రవారం మండపేట రూరల్ సిఐ శ్రీధర్, అంగర ఎస్ఐ అందే పరదేశి ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రామాల్లోని మెయిన్ రోడ్డుల్లో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్), స్థానిక పోలీసులుతో కలిసి కవాతు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో సజావుగా జరగాలని, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నిర్వహణకు ఆటంకం కలిగించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఖర్చులతో బెంబేలు

- తలలు పట్టుకుంటున్న అభ్యర్థులు
- భారం మోయలేమంటున్న కింది స్థాయి నేతలు
- నిబంధనల ప్రకారం ఒక అభ్యర్థి ఎన్నికల వ్యయం మొత్తం రూ.40లక్షల్లోపే ఉండాలంటున్న ఇసి

ప్రజాశక్తి-రాజోలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జనవరి నెల నుంచి ఎన్నికల సందడి మొదలైంది. టికెట్ల ఖరారు కాక ముందే ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారాలు మొదలుపెట్టారు.వివిధ రూపాల్లో ఓటర్లను కలుసుకునేలా కార్యక్రమాలు నిర్వహించారు. అభ్యర్థిగా ఖరారయ్యాక అందరినీ కలవడం సాధ్యం కాదనే ఉద్దేశంతో ముందుగానే ప్రచారాలు చేపట్టారు. ఏప్రిల్ రెండో వారంలో పోలింగ్ ఉంటుందన్న అంచనాతో అందుకు అనుగుణంగా సిద్ధమయ్యారు. అయితే ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యాక ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. రాష్ట్రంలో మే 13న ఎన్నికలు ఉంటాయని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించడమే ఇందుకు కారణం. మార్చి 16న ఎన్నికల షెడ్యూల్ విడుదలైన రోజు నుంచి 58 రోజులు ఉండడంతో అభ్యర్థులు అన్నిరోజులా అని అవాక్కయ్యారు. పోలింగ్‌కు ఇంకా సమయం ఉండడంతో అప్పటివరకు ప్రచారం ఖర్చులు, కార్యకర్తల వ్యయం, అనుచరగణాన్ని భరించడం ఎలాగనే ఆలోచనలో అభ్యర్థులు కొట్టుమిట్టాడుతున్నారు. కాకినాడ,తూర్పు గోదావరి, డాక్టర్ బిఆర్ .అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో అధికార పార్టీ, టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులు ఖరారయ్యారు. ఎన్నికల్లో ప్రచారం చేసి ఓటర్లను ఆకట్టుకోవడానికి అన్ని పార్టీల నేతలు సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. కొందరైతే ఎన్నికల కోడ్ వస్తే ఖర్చు చేసిన సొమ్ము లెక్కల్లోకి వస్తాయనే ఉద్దేశంతో ముందుగానే ఆయా సామాజికవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించి వారి అవసరాలు తీర్చారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాలు సందర్శించి అక్కడికి అవసరమైన సౌకర్యాల కల్పనకు చేయూతనిచ్చారు. డిసెంబరు నెలలోనే వైసిపి కొందరు అభ్యర్థులను ఖరారు చేయడంతో వారు వివిధ వర్గాల ఓటర్లతో సమావేశాలు నిర్వహించి విందు భోజనాలు వడ్డించి అందరికీ బహుమతులు ఇచ్చి ఓటు వేయాలని కోరారు. వివిధ వత్తులు, వ్యాపారులు ఇలా ప్రతిఒక్కరినీ ప్రసన్నం చేసుకోవడానికి చేయని ప్రయత్నం లేదు. మహిళలు, క్షేత్రస్థాయిలో పని చేసే మహిళా ఉద్యోగులకు చీరలు పంపిణీ చేశారు. ఎన్నికల షెడ్యూల్ రాక ముందే కొన్ని నియోజకవర్గాల్లో వారు ప్రణాళిక ప్రకారం తాయిలాల పంపిణీ పూర్తిచేశారు. షెడ్యూల్ వచ్చినా ఏప్రిల్ రెండో వారంలో పోలింగ్ జరుగుతుందని అంచనా వేసుకుని అందుకు అనుగుణంగా ఖర్చులకు సొమ్ములు సిద్ధం చేసుకున్నారు. అనూహ్యంగా మే 13న పోలింగ్ తేదీ ప్రకటించడంతో మరో కొన్ని రోజుల పాటు ఖర్చులకు సొమ్ములు సర్దుబాటు చేసుకోవాలని అభ్యర్థులు మదనపడుతున్నారు. ఎన్నికల ప్రచార రథాలు, నేతలకు వాహనాలు సమకూర్చడం, కరపత్రాలు, జెండాలు, కార్యకర్తలకు భోజనాలు, అల్పాహారం ఇలా ప్రతిదానికి రూ.లక్షల్లో సొమ్ము ఖర్చవుతోంది. నెల రోజులు పెరిగినందున ఆ మేరకు ఖర్చు కూడా తడిసిమోపెడవుతుందన్న ఆందోళన అభ్యర్థులను వెంటాడుతోంది.

ద్వితీయశ్రేణి నేతలను నిలబెట్టుకోవడానికి..

అధికార పార్టీలో కొందరు అభ్యర్థులపై తీవ్ర వ్యతిరేకత ఉన్న క్రమంలో అక్కడి ద్వితీయ శ్రేణి నేతలు కూటమి అభ్యర్థుల వైపు మొగ్గుచూపుతున్నారు. ఇలాంటి వారిని గుర్తించిన అధికార పార్టీ నేతలు వారికి ఆర్థికంగా చేయూత అందించి సర్దుబాటు చేసుకుంటున్నారు. పొరుగు నియోజకవర్గాల నుంచి బదిలీపై వచ్చిన అభ్యర్థులు స్థానిక ద్వితీయశ్రేణి నేతలను ప్రసన్నం చేసుకోవడానికి నానావస్థలు పడుతున్నారు. ఇప్పటి వరకు ఆయా నియోజకవర్గాల్లో ప్రాతినిధ్యం వహించిన ఎంఎల్ఎ వల్ల తాము ఇబ్బందులు పడ్డామని నేతలు చెబుతుండగా వారందరికీ ఆర్థికంగా ఇచ్చుకోవాల్సి వస్తోంది. పోలింగ్ త్వరగా జరిగిపోతే బాగుండనని అభ్యర్థులు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది.

కార్యాలయాల ఏర్పాటుపై మీమాంస

ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు చాలాచోట్ల పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసుకుంటారు. అక్కడి నుంచి కార్యకలాపాల నిర్వహణ, సమన్వయం చేసుకుంటారు. నియోజకవర్గ కేంద్రాల్లో ఇప్పటికే కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నారు. గ్రామ, మండల, డివిజన్ల స్థాయిలో పార్టీ కార్యాలయాల ఏర్పాటుకు అభ్యర్థులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఇప్పుడే వాటిని ఏర్పాటు చేస్తే అద్దెతోపాటు నిర్వహణ భారంగా మారుతుందని భావిస్తున్నారు. ఏ పని చేయాలన్నా ఇంకా 45 రోజులు ఉందంటూ దాటవేత ధోరణి అవలంభిస్తున్నారు.

ముమ్మరంగా వరి కోతలు

కోత కోస్తున్న వరి కోత యంత్రం

ప్రజాశక్తి-మండపేట

మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వరి కోతలు ప్రారంభమయ్యాయి. మండపేట మండలంలో ఈ రబీ సీజన్ కు సంబంధించి 16191 ఎకరాల్లో ఎంటియు 1121 (సన్నాలు) ఎంటియు 3626 (బొండాలు) 4259 ఎకరాల్లో రైతులు వరిని పండిస్తున్నారు. 63,446 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఎంటియు 1121 రకం 47,155 మెట్రిక్ టన్నులు ఎంటియు 3626 రకం 16,290 మెట్రిక్ టన్నులు. మండపేట పట్టణంలో ఒకటి, గ్రామీణ ప్రాంతాల్లో 23 ఆర్‌బికెలు, 6 సొసైటీలు ఉన్నాయి. అన్నింటిలోను ధాన్యం కొనుగోలుకు అధికారులు సిద్ధం చేశారు.

సైన్స్‌పై విద్యార్థులకు అవగాహన

రిటైర్డ్ శాస్త్రవేత్త రామమూర్తికి సన్మానం

ప్రజాశక్తి-రామచంద్రపురం

సైన్స్ యొక్క ప్రాధాన్యతను, మానవుని జీవితంలో సైన్స్ యొక్క పాత్రపై విద్యార్థులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. పట్టణంలోని మోడరన్ విద్యాసంస్థలు వేదికగా విద్యాసంస్థల అధినేత లయన్ జివి.రావు అధ్యక్షతన శుక్రవారం ఈ సదస్సు నిర్వహించారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఏర్పాటుచేసిన 'దేశ అభివృద్ధిలో ఇస్రో పాత్ర' పై పలువురు ప్రసంగించారు. నేషనల్ రిమోటింగ్ సెన్సింగ్ సెంటర్ విశ్రాంత శాస్త్రవేత్త రామమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధిలో ఇస్రో పాత్ర ఎంతో కీలకమన్నారు. మన శాస్త్రవేతల కృషిని విద్యార్థులు గ్రహించాలన్నారు. ప్రత్యేక అతిథిగా హాజరైన రేవతి ఫౌండేషన్ అధ్యక్షులు కె. కృష్ణసాయి, విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి అంటే విజ్ఞాన శాస్త్రమును శాస్త్రీయ దృష్టితో అధ్యయనం చేయాలన్నారు. అనంతరం జివి.రావు మాట్లాడుతూ సైన్స్ సమాజానికి దిక్సూచి దానిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ విద్యార్థులు మోడరన్ సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ

ప్రజాశక్తి-అమలాపురం

లయన్స్ క్లబ్ 316బి గవర్నర్ అఫిషియల్ విజిట్ లో భాగంగా శుక్రవారం వాగ్దేవి లియో క్లబ్, అమలాపురం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంచీలు ఏర్పాటుచేసి, మొక్కలు నాటారు. లియో క్లబ్ అడ్మినిస్ట్రేటర్ జోన్ ఛైర్‌పర్సన్ లయన్ జంపన సుమన్ వర్మ ఆర్థిక సాయంతో వాగ్దేవి లియో క్లబ్ ప్రెసిడెంట్ లియో లయన్ జంపన సౌమ్య, వాగ్దేవి లియో క్లబ్ లియో లయన్ జంపన సిద్ధార్థ వర్మ పర్యవేక్షణలో లియో క్లబ్ పర్మినెంట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఐదు సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు .ఎన్విరాన్మెంట్ ఆక్టివిటీలో భాగంగా జామ మొక్కలు నాటారు. కార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ గవర్నర్ లయన్ వేలూరు సూర్యనారాయణ, ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ ఛైర్‌పర్సన్ లయన్ అనిల్ కుమార్ జైన్, రీజినల్ ఛైర్ పర్సన్ లయన్ ముదునూరి శ్రీరామరాజు, అమలాపురం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మల్లికార్జున స్వామి,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భీమక్రోసుపాలెంలో సుభాష్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం నియోజవర్గం టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఆయన భీమక్రోసుపాలెం లో పర్యటించి టిడిపికి ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం తాళ్ల పొలంలోనూ ఆయన ప్రముఖులను కలుసుకున్నారు. మేడిశెట్టి భాస్కరరావు ఆధ్వర్యంలో దాకే నరేష్, రేవుదుర్గాప్రసాద్ తదితరులు టిడిపిలో చేరారు. ఆయన వెంట టిడిపి, జనసేన, బిజెపి, కార్యకర్తలు పాల్గొన్నారు.

'గిడ్డి' విజయానికి కృషి చేయాలని పిలుపు

ప్రజాశక్తి -మామిడికుదురు

సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి జనసేన, బిజెపి పి.గన్నవరం నియోజకవర్గ ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ విజయానికి కృషి చేయాలని జెడ్‌పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు పిలుపినిచ్చారు. శుక్రవారం లూటుకుర్రులో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి బోణం బాబు ఇంటివద్ద మండల పార్టీ అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్‌అధ్యక్షతన గిడ్డి సత్యనారాయణను నామన సమక్షంలో నగరం టిడిపి కమిటీ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు జాలెం సుబ్బారావు, గుబ్బల నర్సింహా శెట్టి, కోళ్ల సురేష్ బాబు, మొల్లేటి శ్రీనివాస్, రాయుడు ఆనందరావు, పితాని నాగేశ్వరావు, జాలెం రాజేష్,మొల్లేటి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

వైసిపి విజయానికి కృషి చేయాలి

మాట్లాడుతున్న గొల్లపల్లి సూర్యారావు

ప్రజాశక్తి-రాజోలు

వైసిపి విజయం కోసం కృషి చేయాలని రాజోలు వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి గొల్లపల్లి సూర్యరావు అన్నారు.శుక్రవారం తాటిపాకలో గహసాంథులు, బూత్ ఇన్ చార్జిలు, కార్యకర్తలకు ఎన్నికల నిర్వహణపై మామిడికుదురు మండల పార్టీ అధ్యక్షుడు భగవాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సూర్యరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు దాదాపు 100కు హామీలను మేనిఫెస్టో ద్వారా ప్రకటించడం జరిగిందన్నారు. వాటిలో ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. సిఎం వైఎస్ అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అమలుచేశారన్నారు. తాను పార్టీలకు అతీతంగా అనేక అభివద్ధి కార్యక్రమాలు చేశానని అన్నారు. కార్యక్రమంలో కటకంశెట్టి ఆదిత్య, సూరిశెట్టి బాబి,జిల్లెళ్ల శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

వైసిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని ద్రాక్షారామ గ్రామానికి చెందిన పలువురు ముస్లిం యువత శుక్రవారం వైసిపిలో చేరారు. నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్ వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు వైసిపి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మరిన్ని మైనార్టీ సంక్షేమ కార్యక్రమాలు కొనసాగింపుకు వైసిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామ నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

బూత్ ఇన్‌ఛార్జులతో ఎంఎల్ఎ వేగుళ్ల సమావేశం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక టిడిపి కార్యాలయంలో 7, 8,15, 25, 26, 27 వార్డుల బూత్ ఇన్ ఛార్జ్‌లు, కుటుంబ సాధికార సారథులు, నాయకులు, కార్యకర్తలతో ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అధిష్టానం ప్రజాభివద్ధి కోసమే విధివిధానాలను రూపొందించిందని కూటమి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. కేశవరంలో గ్రావెల్ కొండను సైతం మాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్రేయపురం

సార్వత్రిక ఎన్నికల పురస్కరించుకుని ఫిఫ్త్ కార్యక్రమంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై శుక్రవారం రేషన్ డీలర్లు మరియు ఎండియు ఆపరేటర్లతో డిప్యూటీ తహసీల్దార్, శ్రీ మహ్మద్ ఇస్మాయిల్, ఆధ్వర్యంలో అవగాహన, ర్యాలీ శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ నిష్పక్షపాతంగా ఓటు వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఎన్ఎస్ఎస్ సాయం

సాయాన్ని అందజేస్తున్న డిగ్రీ కళాశాల సిబ్బంది

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం స్థానిక శ్రీ వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ లో భాగంగా కళాశాల యాజమన్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి రెడ్డిపల్లి లో ఇటీవల అగ్ని ప్రమాదం బాధితులకు శుక్రవారం అందజేశారు. చుట్టుగుళ్ల పుణ్యవతి శ్రీను, తవిటిక దుర్గాదేవి, కష్ణ రెండు కుటుంబాలకు రూ.15వేల నగదు, కిరాణా, వంట సామగ్రి, కూరగాయలు, నిత్యావసర వస్తువులు, నూతన వస్త్రాలు, పౌష్టికాహారం శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె వి ఆర్ ఎన్ నరసింహారావు, ప్రిన్సిపల్ కె. మనోహర్, ఆంధ్ర సేవారత్న కరాటం ప్రవీణ్, కె.శ్రావణ్ దిలీప్, హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్‌రాయుడు శ్రీరామచంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మసీదుల్లో రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు

మామిడికుదురు మసీద్ లో ముస్లింల నమాజు

ప్రజాశక్తి -మామిడికుదురు

ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ లోని మూడవ శుక్రవారం నమాజ్ ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మామిడికుదురులోని షియా జామియా మసీదు, సున్నీ జామియా మసీదు లలో ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా షబ్బర్ అలీ జయదీ, తారిక్ అన్వర్ రెజ్వి లు రంజాన్ మాసంలోని 18వ రోజు ప్రార్థనల ప్రాధాన్యతను వివరించారు. సుదూర ప్రాంతాల నుండి భక్తులు ఈ నమాజు ప్రార్థనలులో పాల్గొన్నారు. రెండు మసీదులు కూడా భక్తులతో కిటకిటలాడాయి.

పుల్లా సత్యనారాయణను సత్కరిస్తున్న గ్రామస్తులు

బాపనమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి-మండపేట

పాలతోడు గ్రామ దేవత బాపనమ్మ అమ్మవారి ఆలయ 10వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామదేవత బాపనమ్మ అమ్మవారి దేవస్థానం ధర్మకర్త యేలేటి వెంకట్రావు దంపతులు, భక్తులు, దాతలు అమ్మవారికికి పూజలు నిర్వహించారు. అనంతరం కడియ పులంక సత్యదేవ నర్సరీ అధినేత, డాక్టరేట్, భారత్ కళారత్న అవార్డు గ్రహీత పుల్లా సత్యనారాయణ చంటియ్యను సత్కరించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు అన్నందేవుల గోపాలరావు, నిమ్మలపూడి వీరన్న చౌదరి, సరాకులు అబ్బులు, యేలేటి వీర్రాజు, యేలేటి ఆనందరావు, అన్నందేవుల బుజ్జి, దొడ్డ వీరవెంకటరావు, పిల్లా పుల్లయ్య, పిల్లా నాగేశ్వరరావు, యాదగని విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

మండపేట వాకర్స్ నూతన క్యారవర్గం

వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-మండపేట

స్థానిక బురగుంట చెరువు వైఎస్ఆర్ పార్క్ లో శుక్రవారం మహాత్మా గాంధీ మండపేట వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక శుక్రవారం నిర్వహించారు. వాకర్స్ క్లబ్ నూతన అధ్యక్షులు కొన సత్యనారాయణ ఎంపికయ్యారు. కార్యదర్శిగా యోగా గురువు షేక్ అబ్బాస్ కోశాధికారి రావూరి సత్యనారాయణలు ఎన్నికయ్యారు.

అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన పార్కుల్లో ఒకటైన వైఎస్ఆర్ పార్క్ ను తమ యూనియన్ ఐక్యత అందరి సహకారంతో సమస్యల పరిష్కారానికి కషి చేస్తామన్నారు. కార్యక్రమంలో లంక సత్యనారాయణ, తిరుశూల వెంకట్రావు, గంపల సత్యప్రసాదు, వీర్రాజు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

వెంకన్న ఆలయంలో 6 నుంచి 20 వరకూ అష్టోత్తర, కల్యాణాల రద్దు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

కోనసీమ తిరుమల పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవ భాగంగా ఏప్రిల్ 5వ తేదీ నుంచి 9 తేదీ వరకు నిర్వహిస్తారు. స్వామి వారి. అధ్యయనోత్సవాలు .18 తేదీ నుంచి 24 తేదీ వరకు కల్యాణోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అష్టోత్తర పూజలు మరియు కళ్యాణాలు రద్దు చేస్తున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగేఏప్రిల్ నెల 6 తేదీ మరియు 20వ తేదీ శనివారాలు సుప్రభాత సేవ రద్దు చేస్తున్నట్లు తెలియజేశారు.

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

పుల్లేటికుర్రులో దుప్పట్లు పంపిణీచేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో టిడిపి శ్రేణులు ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు ఆపార్టీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మండపేట స్థానిక టిడిపి కార్యాలయం, రాయవరం మండలంలోని చెల్లూరు గ్రామంలో పార్టీ 42 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబుతో కలిసి ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమానులు వేసి ఘన నివాళ కార్యక్రమంలో చెల్లూరు గ్రామ అధ్యక్షులు చుండ్రు వీర్రాజు, నూనె ఏసుబాబు, దేవు శ్రీను, పసల ప్రసాద్, కాదా శ్రీను, దార్ల సుధీర్ బాబు, కొప్పిశెట్టి డ్రైవర్ శ్రీను పాల్గొన్నారు.**కొత్తపేట** జిల్లా టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి అధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆమె స్వగహం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు తాడి నరసింహారావు, ట్రెజరర్ ఎస్.సత్తిబాబు రాజు, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు పి.నారాయణరావు బాలు, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి యాళ్ళ ఉదయ్, దాట్ల బాబు, త్సామా బాబు,సలాది బాబూరావు తదితరులు పాల్గొన్నారు.**రామచంద్రపురం** కుందూరు గ్రామంలో గల టి డి పి కార్యాలయంలో పార్టీ ఆవిర్భవ దినోత్సవాన్ని నిర్వహించారు. మెడిశేట్టి బాబి, పామర్తి బాబి మాట్లాడుతూ ఉమ్మడి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ గెలుపునకు కుందూరు గ్రామం ప్రజలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కట్ట నాగేశ్వరావు, మెడిశెట్టి బాబి, కొరుపల్లి సురేష్ , వంటిపల్లి రావు , జగత రామన్న, బండి రమణారావ, తాడి శేష రావు పాల్గొన్నారు. **అమలాపురం(అల్లవరం)** అల్లవరం మండలం టిడిపి కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణ రాజు అధ్యక్షతన టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, పార్టీ పతాక ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో కడలి వెంకటేశ్వరరావు, కోపనాతి తాతాజీ ,మంతెన సురేష్ రాజు, తోట నరసింహారావు, మామిడి శెట్టి శ్రీరామ్, కాండ్రేగుల వీర వెంకట సత్యనారాయణ, ముత్యాల బాబి, పశ్చిమ ఏడుకొండలు, ముత్తాబత్తుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట** టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని పుల్లేటికుర్రులో ఎన్‌టిఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య స్వగహం వద్ద శుక్రవారం నిర్వహించారు. రాష్ట్ర ఎస్‌సి ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిన్నం బాల విజయారావు, సర్పంచ్ జల్లి బాలరాజు లు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరా రవి, రాష్ట్ర ఎంబిసి సభ్యులు యడ్లపల్లి తుక్కియ్య, చందన సత్తిబాబు, బి.సురేష్, చల్లా గణపతి, ఎం.సత్తిబాబు, కె.శ్రీను టిడిపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** కొత్తపేట టిడిపి కార్యాలయం వద్ద జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కొత్తపేట నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు మాట్లాడారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో కొత్తపేట మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెల్లూరు గ్రామంలో టిడిపి దినోత్సవంలో పాల్గొన్న దేవి శ్రీను తదితరులు

నేరాలు ఘోరాలు

ఆభరణాల చోరీ కేసులో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ఈ నెల 17న ఒక కళ్యాణ మండపంలో జరిగిన పెళ్లి వేడుకల్లో బంగారు ఆభరణాలను దొంగిలించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు సర్పవరం సిఐ శ్రీనివాస్ తెలిపారు. సర్పవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక కళ్యాణ మండపంలో ఈనెల 17వ తేదీన ఒక వివాహానికి పిఠాపురం పట్టణానికి చెందిన నిందితుడు కె.వీర శంకర్ వచ్చాడు. అక్కడ సోఫాపై ఉంచిన హ్యాండ్ బ్యాగ్‌లో నుంచి సుమారు 148 గ్రాముల మూడు బంగారు చైనులు దొంగలించాడు. దీనిపై ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసి సతీష్ కుమార్, డిఎస్‌పి కె.హనుమంతరావు ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. నిందితుని గుర్తించి అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించారు.

అడవి పంది దాడిలో ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- తాళ్లరేవు

పటవల గ్రామంలో అడవి పంది సంచరించి దాడి చేయడంతో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ దాడిలో పటవల గ్రామానికి చెందిన మాసగిరి నాగబాబు అనే వ్యక్తి తొడపై అడవి పంది కరవడంతో తీవ్ర గాయం అయింది. గాయాల పాలైన నాగబాబును ఆసుపత్రికి తరలించారు. ఫారెస్ట్ అధికారులు అడవి పంది ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

పేకాడుతున్న ఆరుగురు అరెస్ట్

ప్రజాశక్తి-ముమ్మిడివరం

పేకాట శిబిరంపై ముమ్మిడివరం పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుండి నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన సమాచారం మేరకు మండలంలోని సిహెచ్.గున్నేపల్లి గ్రామంలో కొబ్బరి తోటలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో శుక్రవారం ఎస్ఐ డి.సురేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.6,810 నగదు మరియు ఐదు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి, నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-గండేపల్లి

పలు గ్రామాల్లో ట్రాన్స్ఫార్మర్ల చోరీకి పాల్పడిన నిందితుని అరెస్ట్ చేసినట్లు ఎస్‌క్షి నౌడు రామకృష్ణ తెలిపారు. ఏలేశ్వరం, గండేపల్లికి చెందిన పెంద్ర ప్రసాద్, అతడి బంధువైన పెంద్ర రవి గండేపల్లి మండలం జెడ్.రాగంపేట ఎర్రంపాలెం, పి.నాయికంపల్లిలో 12 ట్రాన్స్ఫార్మర్లను అపహరించారు. వాటిని అమ్మేందుకు రాజమహేంద్రవరం వెళుతుండగా పెంద్ర ప్రసాద్‌ను అరెస్టు చేశారు. పెంద్ర రవి పరారీలో ఉన్నట్టు ఎస్‌క్షి ఎన్ రామకృష్ణ తెలిపారు.

ఆభరణాలు, నగదు అపహరణ

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట జ్యోతుల నెహ్రూ కాలనీలో గురువారం రాత్రి ఒక ఇంట్లో దొంగలు చొరబడి చోరీకి పాల్పడ్డారు. కాలనీకి చెందిన అడబాల శ్రీను ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం తన బంధువులకు అనారోగ్యంగా ఉందని సామర్లకోట వెళ్లారు. గురువారం రాత్రి వీరు ఇంట్లో లేని సమయం చూసి దొంగలు ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో ఉన్న 10 కాసుల బంగారం, రూ.60 వేల నగదు అపహరించారని తెలిపారు. దీనిపై బాధితులు అడబాల శ్రీను, తన భార్య లీలా కుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్టు ఎస్‌క్షి నాగార్జున రాజు తెలిపారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి- రౌతులపూడి

మండలంలోని ములగపూడిలో శుక్రవారం సత్య దేవా లయన్స్ క్లబ్ నాయకురాలు పర్వత జానకి దేవి పుట్టినరోజు సందర్భంగా గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు పర్వత వివేక్, సత్యదేవ లైన్స్ క్లబ్ నాయకులు పసగడుగుల నానాజీ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సాయం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

స్థానిక శ్రీవెంకటేశ్వరా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, కళాశాల యాజమన్యం రెడ్డిపల్లిలో ఇటీవల అగ్ని ప్రమాదం బాధితులకు శుక్రవారం సాయం అందజేశారు. చుట్టుగుళ్ల పుణ్యవతి శ్రీను, తవిటిక దుర్గాదేవి, కష్ణ రెండు కుటుంబాలకు రూ.15వేల నగదు, కిరాణా, వంట సామగ్రి, కూరగాయలు, నిత్యావసర వస్తువులు, నూతన వస్త్రాలు, పౌష్టికాహారం అందజేశారు. కరస్పాండెంట్ కెవిఆర్ఎన్. నరసింహారావు, ప్రిన్సిపల్ కె.మనోహర్, ఆంధ్ర సేవారత్న కరాటం ప్రవీణ్, కె.శ్రావణ్ దిలీప్, డాక్టర్ శ్రీరామచంద్ర మూర్తి ఉన్నారు.

కాకినాడ రూరల్

సమస్యలపై ప్రత్యేక మేనిఫెస్టో

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ నియోజకవర్గంలో సమస్యలపై ప్రత్యేకమైన మేనిఫెస్టోను రూపొందిస్తున్నట్లు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు తెలిపారు. శుక్రవారం రమణయ్యపేటలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాకినాడ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులే విజయం సాధిస్తారన్నారు. కాపులకు ఎన్నో పథకాలు వారి అభివద్ధికి నిధులు కేటాయించిన చంద్రబాబుకే కాపుల మద్దతు ఉంటుందని దాసు చెప్పారు. సరిగ్గా 43 ఏళ్ల క్రితం ఇదే రోజున టిడిపి ఆవిర్భవించిందని తద్వారా ఎందరికో రాజకీయాల్లో ఉన్నత స్థానం లభించిందన్నారు. అందరినీ మోసం చేసిన వైసిపి, జగన్ అండ్ కంపెనీకి వీడ్కోలు పలకాలని దాసు కోరారు. కాకినాడ రూరల్ జనసేన అభ్యర్థి పంతం నానాజీ, నురుకుర్తి వెంకటేశ్వరరావు, బసవా ప్రభాకరరావు, సిరంగు శ్రీనివాస్, మాధవరపు శ్రీనివాసరావు, జంక్షన్ బాబ్జి పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు: కలెక్టర్

ప్రజాశక్తి-అమలాపురం

ఎన్నికల సంఘం మార్గ దర్శకాల ప్రకారం అన్ని సార్వత్రిక ఎన్నికలకు ఏర్పాట్లు పక్కాగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో కీలకం కానున్న అధికారుల్లో జిల్లా కలెక్టర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఆర్వోగా, జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తార న్నారు. ఎన్నికల ప్రక్రియలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ సెక్టార్, ప్రిసైడింగ్ అధికారులు బి ఎల్ ఓ లు ముఖ్యమేనని, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో రిటర్నింగ్ అధికారులు ఎన్నికల విధుల్లో కొనసాగుతున్నారన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ నుంచి కౌంటింగ్ పూర్తయి ఫలితాలు వెలువడే వరకు రిటర్నింగ్ అధికారులే కీలక పాత్ర పోషిస్తారన్నారు. వీరితో పాటు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల బాధ్యత ఎక్కువగా ఉంటుందని. ఓటర్లుకు ఇబ్బందులు కలుగకుండా, రాజకీయపార్టీల వారు అభ్యర్థులు కోడ్ అతిక్రమించకుండా పర్యవేక్షిం చేందుకు ఎన్నికల కమిషన్ వీరికి ప్రత్యేక అధికారాలను అప్పగిం చిందన్నారు. ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునే వాతావ రణం కల్పించడం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, అభ్యర్థుల నామి నేషన్ పత్రాలు దాఖలు, పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు బూత్ లెవల్ అధికారుల నుంచి జిల్లా ఎన్నికల అధికారుల వరకు ప్రత్యేక బాధ్యతలు నిర్వర్తి స్తార న్నారు. ఎన్నికల హడావుడి ప్రారం భమైన తరు ణంలో వాటి నిర్వ హణలో అధికారులు నిర్వర్తించే బాధ్యతలు బీ.

(1) జిల్లా ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తారని. జిల్లా వ్యాప్తంగా ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తూ ఎన్నికలు ప్రశాంతం గా జరిపించడంలో కీలక భూమిక పోషిస్తారన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి రిటర్నింగ్ అధికారిగా కూడా వ్యవహరిస్తా రన్నారు.

(2) అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి (ఆర్ఒ)

ప్రతి నియోజకవర్గానికి ఒక రిటర్నింగ్ అధికారిని ఎన్నికల సంఘం తరపున నియమిం చిందన్నారు. నోటిఫికేషన్ వెలువడనప్పటి నుంచి ఫలితాలు ప్రకటించే వరకు రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల బాధ్యత ఎక్కువగా ఉంటుందని. ఎన్నికల ప్రవర్తనా నియ మావళి, అభ్యర్థుల ఖర్చు, నామిషన్ల స్వీకరణ, పరిశీలన, తిరస్కరణ, ఉపసంహరణ. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ, బ్యాలెట్ పేపర్ల తయారీ, కౌంటింగ్ వంటి కీలకమైన బాధ్య తలు రిటర్నింగ్ అధికారుల సమక్షంలోనే జరుగుతుందన్నారు. సహాయ రిటర్నింగ్ అధికారి సహకారంతో నియోజకవర్గ ఎన్నికల ప్రక్రియకు వీరే పూర్తి బాధ్యత వహిస్తారన్నారు.

కలెక్టర్ హిమాన్షు శుక్లా

(3) సహాయ రిటర్నింగ్ అధికారులు

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఆర్వోలకు సహాయా ధికారులుగా స్థానిక తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ఏఆర్వోలుగా వ్యవహరిస్తారని. ఆర్వో చేపట్టే బాధ్యతల్ని వీరు సమన్వయంతో నిర్వహిస్తారన్నారు.ఆర్వోకి అన్ని విధాలా సహాయం చేస్తూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తారని. జిల్లావ్యాప్తంగా ఏడు నియోజకవర్గాలకు ఎఆర్ఒలను నియమించామని వారు విధుల్లో నిమగ్నమై కొనసాగు తున్నారన్నారు.

(4) ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు బృందాలు

ప్రతి నియోజకవర్గానికి అవసరమైన ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు ఉంటా యని.. బందాలు ఆయా మండ లాల్లో మద్యం, డబ్బు, ఓటర్లను ప్రలోభ పరిచేం దుకు, తరలించే సామగ్రి అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు నిర్వహిస్తు న్నారన్నారు. నియోజక వర్గంలో ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిస్టిక్ అండ్ సర్వే లెన్స్, ఎంసిసి బందాలు విధుల్లో నిమగ్నమై ఉన్నాయ న్నారు. ఎన్నికలలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లో పోలింగ్ నిర్వహణ తీరును ఎన్నికల అధికారులకు పంపడంలో మైక్రో అబ్జ ర్వర్లు కీలకంగా వ్యవహరి స్తారన్నారు ఎన్నికల ప్రక్రియలో చిట్టచివరి సిబ్బందే బూత్ లెవల్ స్థాయి అధికారి, ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, దరఖాస్తులు వీరే పర్యవేక్షిస్తారని. అర్హులైన పౌరుల పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా విధులు నిర్వర్తిస్తారన్నారు. ఓటరు నమోదు, జాబితా తయారీలో అధికారులకు తోడ్పాటు అందిస్తారన్నారు

(5) సెక్టార్ అధికారులు

ఎనిమిది నుంచి పది పోలింగ్ కేంద్రాల్ని పర్యవేక్షించేందుకు ఒక్కో సెక్టార్ అధికారిని నియమించారని మండలంలో వివిధ శాఖల్లో పనిచేసే గెజిటెడ్ అధికారులని సెక్టార్ అధికారులుగా నియ మించగా వారు పూర్తిగా బాధ్యతలలో నిమగ్నమయ్యారన్నారు. వీరికి పోలీసు సిబ్బంది, వీడియో గ్రాఫర్ను కూడా కేటాయించా రన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూస్తారని. అవసరమైన చోట 144 సెక్షన్ను విధించే అధికా రం వారికి ఉంటుందని. సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ కేంద్రాలలో చేపట్టాల్సిన బందోబస్తును సిఫా రసు చేయడం వంటి విధులు పటిష్టంగా నిర్వహించడం జరుగు తోందన్నారు శాంతి భద్రతల కొరకు పోలీస్ సెక్టార్ అధికారులను కూడా నియమించడం జరిగిందన్నారు

(6) ప్రిసైడింగ్ అధికారులు

ప్రతి పోలింగ్ బూత్ కు ఒక ప్రిసైడింగ్ అధికారి ఉంటారని నిర్దేశించిన పోలింగ్ తేదీ రోజున పోలింగ్ సక్రమంగా జరిపించే బాధ్యతను నిర్వహిస్తారన్నారు ఆయన పోలింగ్ సిబ్బందితో కలిసి ఈవీఎంలు, వీవీపాట్ ను ఇతర పోలింగ్ సామగ్రిని పోలింగ్ కేంద్రా నికి తీసుకువస్తారని. పోలింగ్ అనంతరం సీల్‌వేసి స్ట్రాంగ్ రూంకు తరలిస్తారన్నారు. మరో అధికారి ఎపిఒ ఉంటారని. పోలింగ్ కేంద్రాల్లో జరిగే కార్య కలాపాలన్నీ వీరి పర్యవేక్షణలోనే జరుగుతాయన్నారు.

ఘనంగా గుడ్ ఫ్రైడే

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో శుభశుక్రవారం వేడుకలు (గుడ్ ఫ్రైడే) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ర్యాలీలు నిర్వహించారు.

ద్రాక్షారామలో ర్యాలీ

మండపేట గుడ్ ఫ్రై డేను శుక్రవారం క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణ పరిధిలో అన్ని చర్చిల్లో ఉదయం 9 గంటల నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆర్‌సిఎం చర్చి ఆధ్వర్యంలో ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఫాదర్ కె.రత్నాకర్, ఉపాసకులు సులేమాన్, ఆల్ఫోన్సిస్, డేవిడ్, ప్రసాద్, సంఘ పెద్దలు తదితరుల పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** మాచర, టేకి, కపిలేశ్వరపురం, వెదురుమూడి, కోరుమిల్లి, అంగర తదితర గ్రామాల్లో గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని క్రైస్తవులు చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన క్రైస్తవులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** గుడ్ ఫ్రైడే సందర్భంగా ద్రాక్షారామ రోమన్ కాథలిక్ చర్చ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి భారీ ర్యాలీ ఏర్పాటు చేశారు. 2000 మంది ర్యాలీలో పాల్గొన్నారు. మండలంలోని తిరణంపేట నుంచితోటపేట వరకు శిలువ మార్గం పేరుతో దీనిని నిర్వహించారు. కార్యక్రమంలో ఫాదర్ జోసెఫ్ ప్రభాకర్, ఫాదర్ వినయ్ కుమార్, డాక్టర్ పివి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** బైబిల్ మిషన్ బేతేలు మందిరంలో రెవరెండ్ యదిద్య దేవదాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రార్థనలు నిర్వహిం చారు. **ఆలమూరు** మండలం లోని చింతలూరు న్యూకాలనీ బాప్టిస్ట్ చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా జరుగుతున్న ప్రత్యేక ప్రార్థనలలో జెఎస్‌పి, బిజెపి, టిడిపి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానంద రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-కాకినాడ

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యుటిఎఫ్ హోమ్‌లో 3 రోజులు పాటు జరుగుతున్న విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు ఈ తరగతులన ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి రోజు శాస్త్రీయ దక్పథం, సమాజం పరిణామం క్రమం గురించి జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి జిఎస్‌హెచ్‌పి.వర్మ బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాస్త్రీయ దక్పథం పెరగడం ద్వారా మాత్రమే సమాజ సమగ్ర అభివద్ధి సాధ్యం అవుతుందన్నారు. శాస్త్రీయ దక్పథం పెంపొందించడం, సంస్కరణ స్ఫూర్తిని పెంపొందించడం ప్రతి పౌరుని ప్రాథమిక బాధ్యత అన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానం వల్ల విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కోల్పోతున్నారన్నారు. ఈ విధానం విద్యను కాషాయీకరణ చేస్తుందన్నారు. ఈ విద్యా విధానాన్ని రద్దు చేసి శాస్త్రీయ విద్యా విధానం ప్రవేశం పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపల్‌గా జిల్లా కమిటీ సభ్యులు సంజయ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వాసు, గోపాల్, వంశీ, జయరామ్, దినేష్, అభిషేక్, భాస్కర్, వర్షిక, సుష్మా, విద్యా, లావణ్య పాల్గొన్నారు.

శిక్షణ తరగతుల్లో బోధిస్తున్న వర్మ

రామాలయమే పాఠశాల

పూర్తికాని శివల పాఠశాల ఆధునికీకరణ

ప్రజాశక్తి-రామచంద్రపురం

రెండేళ్లుగా మొదలైన పాఠశాల భవనం ఆధునీకీకరణ పనులు పూర్తికాక విద్యార్థులంతా రామాలయంలోనే చదువు కుంటున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కె.గంగవరం మండలంలోని శివల గ్రామంలో గల దళిత వాడలో ప్రభుత్వ పాఠశాలను నాడు నేడు పనుల కింద సుమారు రూ.12 లక్షలు మంజూరు చేశారు.

మరమ్మతులు పూర్తికాని శివల దళితవాడలోని పాఠశాల ఇదే

ఇక్కడ శ్లాబ్ లీక్ అవ్వడంతో దానిని కూల్చివేశారు. అయితే రెండేళ్ల గడిచిన పాఠశాల అభివద్ధి పనులు పూర్తికాలేదు. దీనితో విద్యార్థులను ఇక్కడ గల రామాలయంలోకి తరలించారు. రామాలయంలోని హాల్లో ఐదు తరగతులు ఒకే చోట నిర్వహించడంతో ఇటు విద్యార్థులకు అటు ఉపాధ్యాయులకు ఇక్కట్లు తప్పడం లేదు. సుమారు 26 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. ప్రధానోపాధ్యాయులు టేకి శ్రీనివాస్ మరో ఉపాధ్యాయులు రంగారావు లను ఈ విషయమై ప్రశ్నించగా పాఠశాలకు మంజూరైన నిధులు సక్రమంగా విడుదల కాకపోవడంతో పనులు ఆలస్యం అయ్యాయని నిధులు మంజూరైన తర్వాత పనులు పూర్తవుతాయని అంతవరకు ఇక్కడే విద్యాభ్యాసం కొనసాగిస్తామని వివరించారు.

దళితవాడలోని రామాలయంలో విద్యార్థులు

పనులు వేగంగా పూర్తిచేస్తాం

శివల గ్రామంలో రెండేళ్లుగా పాఠశాల ఆధునీకరణ పనులు పూర్తికాలేదని విద్యార్థులు అంతా చిన్న రామాలయంలో ఒకే చోట గదిలో ఇరుకుగా ఉంటున్నారని మండల విద్యాశాఖ అధికారి ఎ.నాగరాజు ను వివరణ కోరగా నాడు-నేడు పనుల్లో రావాల్సిన రివాల్వింగ్ ఫండ్ ఆలస్యం కావడంతో సమస్యలు ఒప్పందం అయ్యాయని అన్నారు. ప్రస్తుతం రివాల్వింగ్ ఫండ్ మంజూరు అయిందని పనులు వేగంగా పూర్తి చేస్తామని ఆయన వివరించారు.

జనసేన పార్టీకి పితాని రాజీనామా

ప్రజాశక్తి-ముమ్మిడివరం

టిక్కెట్లు కేటాయింపులో సామాజిక న్యాయాన్ని పాటించకపోవడాన్ని నిరసిస్తూ పార్టీకి, క్రియాశీలక సభ్యత్వానికి జనసేన పార్టీ పిఎసి సభ్యుడు మరియు నియోజక వర్గ ఇన్ ఛార్జ్ పితాని బాలకష్ణ రాజీనామా చేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జన సేన పార్టీ కార్యాలయం నందు శుక్రవారం సానబోయిన వీరభద్రరావు అధ్యక్షతన విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బాలకష్ణ తన అవేదన వ్యక్తం చేస్తూ జనసేన పార్టీ అధ్యక్షుడు అసెంబ్లీ టికెట్ల కేటాయింపులో సామాజిక న్యాయానికి తూట్లు పొడిచారని, తనకు జరిగిన అన్యాయానికి పార్టీకి, క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. శనివారం సిఎం జగన్ సమక్షంలో వైసిపిలో చేరుతున్నానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ముమ్మిడివరం అభ్యర్థిగా పోటీ చేస్తున్న పొన్నాడ సతీష్ కుమార్‌ను గెలుపునకు కృషిచేస్తానని అన్నారు. అలాగే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వైసీపీ అభ్యర్థుల గెలుపు కోసం కాకినాడ మాజీ మేయర్ సరోజ తో కలిసి పనిచేస్తామన్నారు. కాకినాడ మాజీ మేయర్ పులసపల్లి సరోజ మాట్లాడుతు తెనాలిలో నాదెండ్ల మనోహర్ తో పాటు జనసేన అభ్యర్థులను ఓడించేందుకు శెట్టిబలిజ నాయకులు నడుంబిగించాలని కోరారు.

'ఎజిపి' పదవికి శ్రీనివాసు రాజీనామా

ప్రజాశక్షి-ఆలమూరు

మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఎజిపి)గా విధులు నిర్వర్తిస్తున్న, వైసిపి నేత నామాల శ్రీనివాసు తమ పదవికి రాజీనామా చేశారు. ఈమేరకు రాజీనామా లెటర్‌ను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు ఈనెల 23న పంపించినట్లు శ్రీనివాసు శుక్రవారం విలేకరులకు తెలిపారు. గత రెండున్నరేళ్ల కాలం నుంచి పేదలకు న్యాయ సాయాన్ని అందించేందుకు అవకాశం లభించడం పట్ల ఆయన సంతప్తిని వ్యక్తం చేశారు. వ్యక్తిగత కారణాలతోనే ఎజిపి పదవికి రాజీనామా చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఎన్నికల కోడ్‌పై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎన్నికల సందర్భంగా కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎంసిసి కన్వీనర్, ఎంపిడిఒ జి.ఉషారాణి అన్నారు. శుక్రవారం తాటిపర్తిలో ఆమె పోలింగ్ బూత్‌లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద ఆమె సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల కోడ్‌ను సమర్థవంతంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్వీప్ లక్ష్యంపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరిస్తూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసే విధంగా అవగాహన పెంచాలన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి కె.రాజశేఖర్, విఆర్ఒ వెంకటేశ్వరరావు, పంచాయితీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సదస్సు కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి- తాళ్లరేవు

కాకినాడలో శనివారం నిర్వహించే పౌరచట్ట సవరణ, అనర్థాలు అంశంపై జిల్లా స్థాయి సదస్సును జయప్రదం చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ పౌరసత్వ సవరణ చట్టం తీసుకువచ్చి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ఐక్యతను దెబ్బతీసి ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఉందని ఈ పౌరసత్వ సవరణ చట్టం వల్ల ఏమీ అనర్థాలు వస్తాయో తెలియజేయడం కోసం రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు వివిధ ప్రజాసంఘాల నాయ కులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. టి.ఈశ్వరరావు, వి.ఏడుకొండలు, వి.శ్రీని వాసరావు పాల్గొన్నారు.

ముగిసిన 'టైగర్ ట్రయింప్' సైనిక విన్యాసాలు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, కాకినాడ రూరల్

భారత్, అమెరికా భద్రతా దళాల సంయుక్త సైనిక విన్యాసాలు నాలుగో రోజు శుక్రవారం ముగిశాయి. కాకినాడ సముద్ర తీరంలో '2024 టైగర్ ట్రయింప్' పేరుతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో ఇరు దేశాల ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ సైనికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ నెల 26 నుంచి విన్యాసాలు జరుగుతుండగా శని, ఆదివారాల్లో విశాఖపట్నంలో ముగుస్తాయని అధికారులు చెప్పారు. భారత్‌కు చెందిన ఐఎన్ఎస్ ఐరావత్, ఐఎన్ఎస్ కేసరి యుద్ధనౌకలు, అమెరికా నౌకలు, హెలికాప్టర్లు మోహరించి విన్యాసాలు చేపట్టారు. భారత్ నుంచి 700 మంది, అమెరికా నుంచి 400 మంది సైనికులు పాల్గొన్నారు. రెండు దేశాల నౌకల మధ్య క్రాస్ డెక్ హెలికాప్టర్ ఆపరేషన్లు నిర్వహించారు. విన్యాసాలకు సంబంధించిన వివరాలను ఆర్ఎడిఎం మార్టినెజ్, మేజర్ జనరల్ అఖిలేష్ కుమార్ వివరించారు. రెండు దేశాల మధ్య అవగాహన, అనుభవాలను పంచుకునేందుకు ఈ విన్యాసాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో మరింత చొరవతో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

విన్యాసాల్లో పాల్గొన్న ఇండో అమెరికన్ సైనికులు

ఆదిత్య రెడ్‌క్రాస్ వాలంటీర్లకు విసి అభినందన

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల రెడ్ క్రాస్ వాలంటీర్లను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ విసి ప్రొఫెసర్ కె.పద్మరాజు అభినందించారని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు తెలిపారు. వాలంటీర్లు పలు సేవా కార్యక్రమా ల్లో పాల్గొనడమే కాక ఏటా దినోత్సవాల పెరేడ్‌లో చక్కని ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. కాకినాడ ఇండియన్ రెడ్ క్రాస్ కార్యాలయంలో చైర్మన్ వైడి.రామారావు అధ్యక్షతన జరిగిన సభలో ఆదిత్య డిగ్రీ కళాశాల యూత్ రెడ్ క్రాస్ వింగ్ వాలంటీర్లను ప్రొఫెసర్ పద్మరాజు అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, మానసిక, శారీరక దఢత్వానికి ఈ విధమైన సంఘ సేవా కార్యక్రమాలు ఉపయోగపడ తాయన్నారు. ఆదిత్య డిగ్రీ విద్యార్థులు ఆల్ రౌండ్‌గా తమ ప్రతిభ చూపుతున్నారని అభినందించారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమం లో ఐఆర్‌సిఎస్ సెక్రటరీ శివకుమార్, ఆదిత్య అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దివాకర రావు, రెడ్ క్రాస్ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

యానాం వార్తలు

అధికారులతో సిఎస్ చౌహాన్ సమీక్ష

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శరత్ చౌహాన్ శుక్రవారం యానాం అధికారులతో సమావేశమై పలు అంశాలపై సమీక్ష జరిపారు. ఆయన పుదుచ్చేరి సిఎస్‌గా బాధ్యతలు చేపట్టిన తరవాత తొలిసారి యానాం పర్యటనకు విచ్చేశారు. ఈ మేరకు స్థానిక ప్రాంతీయ పరిపాలనాధికారి మునుస్వామి ఛాంబర్‌లో ఆయా శాఖల అధికారులతో పలు అంశాలపై చర్చించారు. ఆయా శాఖల వారీగా సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. అధికారులకు ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పరిపాలనాధికారి మునుస్వామితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ అతిథి గహం వద్ద చౌహాన్ పరిపాలనాధికారితో కలిసి మొక్కలు నాటారు.

అడుగంటిన మంచినీటి చెరువులు

ప్రజాశక్తి-యానాం

నియోజకవర్గ ప్రజలకు ఈ వేసవి తాగునీటి కష్టాలు తప్పేలా లేవు వేసవికి ముందే చెరువులు నింపి స్టోరేజ్ చేయాల్సిన అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే వేసవి మొదట్లోనే చెరువులు అడుగంటాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లాడి సత్తిబాబు, అర్ధాని దినేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువులను తాగునీటితో పూర్తిగా నింపే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రోజురోజుకీ ఎండల తీవ్రత పెరుగుతున్నందున వృద్ధులు, చిన్నారులు అప్రమత్తంగా ఉండాలని ప్రకతి వైద్యులు డాక్టర్ వేదుల శ్రీరామ శర్మ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వేసవిలో నూనె పదార్థాలు, వేపుళ్లు, కారం, మసాలా వీలైనంతవరకు తగ్గించి తీసుకోవాలన్నారు. పుచ్చకాయ, ద్రాక్ష, కర్బూజ వంటి పండ్ల రసాలను సేవించాలన్నారు. చల్లని మజ్జిగ, కొబ్బరి నీళ్ల తీసుకోవాలన్నారు. తప్పనిసరిగా బయటికి వెళ్లాల్సి వస్తే గొడుగు తీసుకువెళ్లాలని తెలిపారు. కాటన్ దుస్తులు ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రేలంగి బాపిరాజు, ఎస్. శ్రీ నగేష్ పాల్గొన్నారు.

దొరబాబు విజయ సంకల్ప యాత్ర

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక 27వ వార్డు పరిధిలో వైసిపి పెద్దాపురం అభ్యర్థి దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో శుక్రవారం విజయ సంకల్ప యాత్ర నిర్వహించారు. యాత్ర సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల అమలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, కౌన్సిలర్లు కనకదుర్గ, యండమూరి విజయలక్ష్మి, పప్పుల దుర్గారావు, విడదాసరి రాజా, ఆరెళ్ల రాఘవ, కౌన్సిల్ కోఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, షేక్ రఫీ పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్రేయపురం

సార్వత్రిక ఎన్నికల పురస్కరించుకుని ఫిఫ్త్ కార్యక్రమంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై శుక్రవారం రేషన్ డీలర్లు మరియు ఎండియు ఆపరేటర్లతో డిప్యూటీ తహసీల్దార్, శ్రీ మహ్మద్ ఇస్మాయిల్, ఆధ్వర్యంలో అవగాహన, ర్యాలీ శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ నిష్పక్షపాతంగా ఓటు వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

నేడు సామర్లకోటలో రన్ ఫర్ జీసస్

ప్రజాశక్తి-సామర్లకోట

సామర్లకోట మండల పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పాస్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎం.సాల్మన్ రాజు, కార్యదర్శి డాక్టర్ వి.జాన్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ రన్ ఫర్ జీసస్ కార్యక్రమం శనివారం ఉదయం 6 గంటలకు స్థానిక సిబిఎం హైస్కూల్ గ్రౌండ్ నుంచి ప్రారంభించి లూథరన్ చర్చి, పోలీస్ స్టేషన్, పెన్షన్ లైన్, మెహర్ కాంప్లెక్స్, మఠం సెంటర్ మీదుగా స్టేషన్ సెంటర్‌కు చేరుకుంటుందని, గాంధీబొమ్మ సెంటర్, బళ్లమార్కెట్, పాత ఎమ్మార్వో సెంటర్, ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి మీదుగా సెంటినరీ బాప్టిస్ట్ చర్చికి చేరుకుని ముగియనున్నట్టు చెప్పారు.

ప్రకటన

మా క్లయింట్ అయిన **M/s. గోదావరి కోచింగ్ సెంటర్,** Rep. మేనేజింగ్ డైరెక్టర్, **దేశెట్టి లావణ్య,** W/o. **దేశెట్టి రాంబాబు,** రాజమండ్రి ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్ **M/s. గోదావరి కోచింగ్ సెంటర్** పేరు మీద 2011 నుండి ఉపాధ్యాయ ఉద్యోగాలకు కోచింగ్ ఇస్తూ అనేక అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ వస్తున్నారు.

సంస్థ ఎదుగుదలను ఓర్వలేని కొందరు సంస్థపై దుష్ప్రచారం చేయడానికి ప్రయత్నించుచున్నారు అని తెలిసినది. గోదావరి కోచింగ్ సెంటర్ అను సంస్థపై గాని, సంస్థ యాజమాన్యంపై గాని ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని మార్ఫిడి ఆడియోలు (లేదా) వీడియోలు చేసి Whatsapp మరియు Facebook వంటి సోషల్ మీడియాలలో దుష్ప్రచారం చేసిన యెడల నా క్లయింట్ తీసుకొనే సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు అగుదురు అని తెలియజేయడమైనది.

రాజమండ్రి 30-3-2024 — **కె.భరణికుమార్** అడ్వకేట్, రాజమండ్రి

St.John's College Of Education,
Rajamahendravaram, East Godavari District
(Affiliated to Adikavi Nannaya University, Approved by NCTE) Recognized by Govt., of A.P.

ADMISSION INTO B.ED. "B" CATEGORY & "A" CATEGORY SPOT SEATS

Applications are invited from the eligible candidates for B.Ed. Course Under Management Quota & Spot Admissions for the Academic year 2023-2024

College Status : **Non Minority**
Intake : **50**

COLLEGE VACANCY POSITION

Category A Left over Seats (Spot) : **28 + 5 (EWS)**
Category B Seats Management Quota : **12**

Eligibility - Bachelor Degree or P.G. with 50% marks for OC and 40% for BC, SC, ST With or Without Ed.CET-2023

Photo Copies : SSC, Intermetiate Marks, Degree or P.G Marks lists. O.Ds, Study Certificates (10th to Degree) and Caste Certificate, TC should be submitted to the college office by Personally between 10.00 A.M. to 4.00 P.M. or before 03-04-2024.

Contact : 93939 39789, 93939 39678 — **Secretary & Correspondent, Date : 29-03-2024**